కథానిక

# 'పాడులోకం'

- మాధవరపు కృష్ణ -

"నన్ను బతికించండి చంపక..." అప్పారావు నిద్రలో పెద్దగా కలవరించేసరికి ఉలికిపాటుతో లేచిన శ్రీలక్ష్మి కొద్ది క్షణాలు మొగుడ్ని అయోమయంగా చూసింది. తర్వాత పడుకోబోయింది.

"రక్షించండర్రా" అప్పారావు రెండోసారి పలవరించడంతో శ్రీలక్ష్మి ఈసారి భయపడింది. భర్తని కదిపి పిల్చింది. అప్పారావు లేచి కూర్చుని మంచి నిద్ర చెడగొట్టావు ఎందుకన్నాడు. ఈలోగా శ్రీలక్ష్మి మంచినీళ్ళ గ్లాసు తెచ్చి యిచ్చి, "పీడకల కన్నారు కాబోలు గట్టిగా రెండుసార్లు పలవరించారు, భయపడ్డాను" చెప్పింది.

అప్పారావు మంచినీరు తాగుతూ అలాగా పాపం అన్నట్టు తలూపాడు. తర్వాత గ్లాసు భార్యకిచ్చి ఒక పక్కకి తిరిగి పడుకున్నాడు భార్య సలహా ప్రకారం. శ్రీలక్ష్మి నిద్రకుపక్రమించలేదు. భర్త పలవరింత గురించి కొద్దిసేపు ఆలోచించింది. కొన్ని కలలు నిజమవుతాయంటారు. ముఖ్యంగా తెల్లవారగట్టని మరీనట! ఆయనకేమయినా అయితే నా గతేం కాను. దేవుడా కాపాడు" మంగళ సూత్రాలు కళ్ళకద్దుకుని పడుకుంది.

** ** **

"నన్ను చంపక బతికించండి... మిమ్మల్ని తగలెయ్య..." అప్పారావు ఆ రాత్రి మళ్ళీ పలవరించాడు. అందుకు నిద్రలేచిన శ్రీలక్ష్మి అప్పారావుని లేపి మంచితీర్థం తాగించి పడుకోమనడం - తాళిని కళ్ళకి తాకించుకోవడం యథాప్రకారం చేసింది తప్ప మీ పలవరింతకి కారణభూతమైన కలేమిటి? అని ప్రశ్నించలేదు. కాని ఇప్పుడు అడగబోయి, "పాపం! ఆఫీసు పని చేసి చేసి అలిసిపోయుంటారు. ఈమధ్య ఆదివారం కూడా వచ్చేసి ఆలస్యంగా వస్తున్నారు. మిగతావాళ్ళు పెందరాళే వస్తారు. అదేం ఆఫీసో?" అని సరిపెట్టుకుంది.

** ** **

మూడో ఆదివారం రాత్రి కూడా అప్పారావు అలాగే పలవరించి శ్రీలక్ష్మి నిద్ర పాడుచేశాడు. అందుకామె చింతించలేదు. భీతిపడలేదు. ఒకే రకం పలవరింత రిపీటు అయినందుకు ఆశ్చర్యపోయింది. పైగా ఆదివారం పనిగట్టుకుని సంభవిస్తున్నందుకు మరీ విస్మయురాలైంది. ఆసక్తి కల్గింది. అందుకే మంచినీరు తాగాక అడిగేసింది ఆ కల ఏమిటని? అప్పారావుకి గుర్తుకి రాక ఏమని పలవరించానన్నాడు.

అదేనండి "నన్ను చంపక బతికించండి..." చెప్పింది భర్తకి శ్రీలక్ష్మి వెంటనే అప్పారావు గతుక్కుమని తర్వాత సంబాళించుకున్నాడు. "నువ్వు వినడం పొరపాటు. నేనలా పలవరించను" కొట్టిపారేశాడు. అయినా శ్రీలక్ష్మి విడువలేదు.

మూడు ఆదివారాల నుంచి సీరియల్‌గా విన్నాను కాబట్టి నేను చెప్పింది యథార్థం. మీకే జ్ఞాపకం వుండి వుండదు. గుర్తుకి తెచ్చుకోండి ధీమాగా అంది.

అప్పారావు తనకి తాను తిట్టుకున్నాడు. దిక్కుమాలిన పలవరింతని. డబ్బుపోయి శని పట్టినట్టు బాధపడ్డాడు. అది పైకి కనిపించనివ్వలేదు. జ్ఞప్తికి ప్రయత్నిస్తున్నట్టు కొద్ది క్షణాలు కళ్ళు మూసుకున్నాడు. శ్రీలక్ష్మి ఆదివారం పలవరింత కల భర్త నోటనుంచి వినడానికి సిద్ధంగా వుంది. అప్పారావు కణతలు రుద్దుకున్నాడు. కళ్ళు నలుముకున్నాడు. అది గాంచిన శ్రీలక్ష్మి "అనవసరంగా భర్తని హైరాన పెట్టానా? అనుకుని పాపం! గుర్తు రాక అవస్థపడిపోతున్నారు. నాకు తట్టింది చెప్పి సహకరిస్తాను... గుర్తుకి వస్తుందేమో?... మీ పలవరింత ప్రకారం మీకు యమలోకం కల వచ్చి వుండాలి. అక్కడి యమభటుల్ని గాంచి భయపడి పలవరించి వుంటారు. అమ్మో ఆ పేరు వింటేనే గుండెలు కొట్టుకుంటాయి. కల్లోకొస్తే ప్రాణాలు పోతాయి. ఏమంటారు?" శ్రీలక్ష్మి

అప్పారావు శ్రీలక్ష్మి వదిలిపెట్టదని గ్రహించాడు. కళ్ళు తెరిచి ఓరగా చూశాడు. శ్రీలక్ష్మి ఆసక్తితో వుంది.

" ఆ....ఆ...ఆ. బాగా గుర్తుచేశావు. నాకు వచ్చింది యమలోకం కలకాదు. అదో లోకం. పేరు చతుర్ముఖ పారాయణ లోకం! అక్కడ జీవం లేని యాభైరెండు చిన్న చిన్న అట్టముక్కలతో నేను యుద్ధం చేయాల్సి వచ్చింది. ఓడితే చంపుతాయి. నా కళ్ళెదుట అప్పటికే చాలామంది వాటి వాత పడ్డారు. ఆ భయంతో పలవరించాను" అప్పారావు అతికినట్టు చెప్పేడు.

శ్రీలక్ష్మి అమాయకంగా నోరు తెరిచి వింది. భార్యని నమ్మించగల్గినందుకు అప్పారావు బ్రహ్మానందభరితుడయ్యాడు.

వ్యసనం చుట్టూ తిరిగే మనిషి కలభంలాగే మాడిపోతాడు అని ఆ భర్త గ్రహిస్తే ఆ భార్య తాళి గట్టిగా వుంటుంది. ■



ముక్కు పగిలిన శిల్ప

తన చట్టి ముక్కుకు ఇటీవలే శిల్పాశెట్టి ఆపరేషన్ చేయించుకుంది. అంతాబానే వుంది. డాక్టర్లేమో ముక్కుకు ఏమీ తగలకుండా చూసుకోమ్మ అన్నారు. సినిమా షూటింగ్‌లో ఆమె అదృష్టం బాగోక ముక్కు మీద పొరపాట్న ఎవరో చేయివేశారు. చేయి వేసినావిడ భయపడి భోరుమంటే శిల్పా నిమ్మకు నీరెత్తినట్లు కూర్చుంది.


ప్రీమియర్ సూపర్ కెమెరా
కేవలం రూ. 350/ లకే
ప్రతి ఆర్డర్ పై రిస్ట్ వాచి ఉచితం



ఈ కెమెరా ద్వారా బ్లాక్ అండ్ వైట్ మరియు రంగుల ఫోటోలు తీసుకొనవచ్చును. ఫ్లాష్ వసతి కలదు. వివాహము, పార్టీలు, పిక్నిక్‌లు వంటి సందర్భములలో నెలకు రూ. 5000 వరకు సంపాదించుకొనవచ్చును. కెమెరావెల రూ. 350నచ్చకపోయినచో ధర వాపస్ చేయబడును. తపాల ఖర్చులు అదనం.

ప్రతి ఆర్డర్ పై రిస్ట్ వాచి ఉచితం

GOPE TRADERS (P) P.O.: MAIRA BARITH (GAYA)

అద్భుతమైన ఉంగరం ఉచితం

మీరు చింతించు చున్నారా ? ఈరోజే మీరు మీ విచారాన్ని మర్చిపోండి ఉంగరాన్ని ధరించుటవల్ల మీరు కోరుకున్న స్త్రీ లేదా పురుషులు మీ వశమవగలరు వ్యాపారము నందు లాభము, కోర్టు వ్యవహారములందు జయము, పరిక్షలందు ఉత్తీర్ణత, ఉన్నతమైన ఉద్యోగము, రోగము నుండి విముక్తి, కోరుకున్న వివాహము మరియు మీ సమస్త కోర్కెలు గ్యారంటీగా నెరవేరగలవు వెంటనే పేరు, రాశి వ్రాస్తూ ఉంగరాన్ని ఫ్రీగా పొందండి. మరియు మీ జీవితాలను సుఖమయం చేసుకోండి.

SAGAR ASHRAM (P)
P.O.: MAIRA BARITH (GAYA)